**పల్లవి :**

దేవరచిత్తం దివ్యనిధీ
దేవనిర్మిత విధీ యవధానం

**చరణాలు :**

అతివలు నాట్యం బాడెదమని, వు-
న్నతి మెరయుచు నున్నారిదివో
ప్రతినలతో రంభయు మేనకయును
ధృతి కరుణాంబుధి ధీయవధానం

గానవిద్య తమకంబున వినుమని
కానుక లివె సురకాంతలవి
కానుపించుకో గంధర్వ సతులను
ధీనుత పంపు సుధీయవధానం

పరియంకంబున పవళించెదవో
సిరుల విభవముల చెలగెదవో
తిరువేంకటగిరిదేవ అన్నిటా
తిరమందితి విటు ధీయవధానం

*(V–19)*